## జాబ్ మేళాను సద్వినియోగపర్చుకోండి




రాయదుర్గం, నవంబర్ 3 (అనంత ప్రభ)

అమరావతిలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగపర్చుకోవాలని నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సమైక్య ఆధ్వర్యంలో గుంటూరులోని హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో డిసెంబర్ 13వ తేదీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాయదుర్గంలోని ఎమ్మెల్యే స్వగృహంలో సోమవారం ఆయన మెగా జాబ్ మేళా వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెగా జాబ్ మేళాకు విస్తృత ప్రచారం కల్పించాలన్న ఉద్దేశంతో సమాఖ్య నిర్వాహకులు ప్రతి నియోజకవర్గంలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యేల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. 50కి పైగా కంపెనీలు ఈ మేళాలో పాల్గొనబోతున్నట్లు వివరించారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈనెల 23వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. క్యూఆర్ కోడ్ ఉపయోగించి దరఖాస్తు చేసుకున్న వారికి ఆన్లైన్లో కాల్ లెటర్స్ పంపుతారని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగపర్చుకోవాలని కాలవ తెలియజేశారు.

## నూతన గృహప్రవేశం ఈ కార్యక్రమం



గుడిబండ, నవంబర్ 3 (అనంత ప్రభ)

ఈరోజు అగ్రహారం వైఎస్సార్ సీపీ నాయకుడు శ్రీరామ్ రెడ్డి వారి నూతన గృహప్రవేశం ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హలుకూరు కాంత్ రాజు గారు సిసిగిరి సర్పంచ్ డిఎల్ యంజార్ గౌడ్ గారు మరియు రాజు, రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## "నీలకంఠాపురం శాంతా & జయరాం నేత్ర కేంద్రం" ప్రారంభోత్సవ కార్యక్రమం



మడకశిర, నవంబర్ 3 (అనంత ప్రభ)

నీలకంఠాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన "ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ" మరియు "నీలకంఠాపురం శాంతా & జయరాం నేత్ర కేంద్రం" ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రొళ్ళ జెడ్పీటీసీ అనంతరాజు గారు

## ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం



మడకశిర, నవంబర్ 3 (అనంత ప్రభ)

ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రవి శేఖర్ రెడ్డి గారు , వాగేశ్ గారు, గుడిబండ జెడ్పీటీసీ భుతరాజు గారు, సీనియర్ నాయకులు న్యాయవాది ఆశ్వత్ గారు మరియు ఇతర వైసీపీ నాయకులు

## కాశీ బుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటలో మరణించిన వారి ఆత్మకు శాంతి



గుడిబండ, నవంబర్ 3 (అనంత ప్రభ)

ప్రియతమ నేత , మాజీ ముఖ్యమంత్రివర్యులు , పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాశీ బుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటలో మరణించిన వారి ఆత్మకు శాంతి కోరాలని మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరలకప్ప సార్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ అన్న మండల కన్వీనర్ యంజార్ గౌడ్ అన్న గారు గుడిబండ సర్పంచ్ కరుణాకర్ అన్న గారు కేరెకర సర్పంచ్ శివన్న గుణ్ణే మోరబగల్ మాజీ సర్పంచ్ నాగరాజు గుప్తా ఎంపీటీసీ పాత లింగప్ప గుడుద్దహళ్లి నాగరాజు మాజీ డీలర్ నాగరాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## "శ్రీ సత్య సాయి శతజయంతి" ఉత్సవాల ఏర్పాట్లపై ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం




పుట్టపర్తి, నవంబర్ 3 (అనంత ప్రభ)

సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో "శ్రీ సత్య సాయి శతజయంతి" ఉత్సవాల ఏర్పాట్లపై ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసయ్య, ఎస్ఈ పిఆర్ మురళీమోహన్, డిపిఓ సమత, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పబ్లిక్ హెల్త్ నరసింహ, విద్యుత్ ఎస్ %వవ% సంపత్ కుమార్, డిఎంహెచ్వో ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ మధుసూదన్, ఆర్ అండ్ బి, ఫైర్, ఉద్యానవనం, వివిధ శాఖల జిల్లా అధికారులు సత్యసాయి ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సింగనమల శ్రీ రంగరాయల చెరువులో తెప్ప తిరుణాల మహోత్సవ కార్యక్రమం



శింగనమల, నవంబర్ 3 (అనంత ప్రభ)

సింగనమల శ్రీ రంగరాయల చెరువులో తెప్ప తిరుణాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ బండారు కుటుంబం క సభ్యులు వచ్చి దీపోత్సవ పాల్గొన్న ఎమ్మెల్యే సింగనమల క్రాస్ ఋషి శంగ్ర మహాముని శ్రీ రంగరాయలు పేరు మీద ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సేవా సంఘం సభ్యులు

జె. రామ్ చరణ్ యాదవ్ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులందరికీ సెల్వ కప్పి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు అలాగే సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ , సింగనమల నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసుల , సింగనమల చెరువు హాయ్ కట్ అధ్యక్షులకు సత్యనారాయణ, సింగనమల క్రాస్ లో రాత్రి సమయంలో మండల ప్రజల అనేక గ్రామ ప్రజలు బస్సు దిగి ఇబ్బంది పడుతుంటారు ముఖ్యంగా మహిళలు, రాత్రి సమయంలో బస్సు దిగాలంటే భయపడేవారు, గత పది రోజుల కిందట సింగనమల డిప్యూటీ.ఎమ్మార్వో సింగనమల ఎంపీడీవో అర్జీ రూపంగా మండల ప్రజలు సేవా సంఘం సభ్యులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇచ్చిన వెంటనే సింగనమల క్రాస్ దగ్గర సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు విద్యుత్ దీపాలు వేయించడం, జరిగింది, అక్కడే, ఒక బోరు రిపేర్ చేయించి అన్నదాన కార్యక్రమానికి మంచినీరు అందించారు ,సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యే సింగనమల క్రాస్ లో. ఋషి శృంగ మహామణి నిత్య అన్నదాన ఆశ్రమానికి ప్రభుత్వం స్థలం కేటాయించమని మండల ప్రజలు అడగడం జరిగినది ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలాన్ని వాటిని పరిశీలించి మంజూరు చేస్తామని తెలిపారు అందించారు, ఎమ్మెల్యే అధికారులకు వారికి ప్రత్యేకంగా మండల నియోజవర్గం ప్రజలు మరియు సేవా సంఘం సభ్యులు, ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామ్ చరణ్ యాదవ్ ఆదినారాయణ, నారాయణస్వామి, ఎర్రప్ప, తదితరులు పాల్గొన్నారు

## ఆదోని జిల్లాగా ఏర్పాటయితే బెంచ్ హై కోర్ట్ పెట్టడానికి 10 ఎకరాలు భూమిని నేనిస్తాను మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన



ఆదోని, నవంబర్ 3 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో ఈరోజు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన కార్యాలయం నందు విలీకర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని జిల్లా గా ప్రపోజల్ పెడితే నేను బెంచ్ హైకోర్టు పెట్టడానికి 10 ఎకరాలు పొలాన్ని నేను ఉచితంగా ఇస్తానని తెలిపారు ఆదోని జిల్లా సాధన కమిటీ ఏర్పాటు చేశాం కానీ జిల్లా కోసం ఎంతో పోరాడుతూనే ఉన్నాం కానీ నాయకులు అందరూ కలిసికట్టుగా పార్టీలకు అతీతంగా అందరూ జిల్లా కోసం తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని తెలపాలని ఆదోని అభివృద్ధి అయితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది జిల్లా అయితే ఇంకా మేలు జరుగుతున్నాయి ఇక్కడ చూసిన ప్రమాదాలు రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి కానీ ఇంతవరకు ఆదోని ఎంతో పేరుగాంచిన ఉందని కానీ ఇప్పటివరకు జిల్లాగా ఏర్పాటు కాలేదని జిల్లా అయితే ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు వస్తాయని జిల్లా సాధన కోసం అందరూ కృషి చేయాలని తెలిపారు అలాగే నాయకుడు కూడా ముందుకు వచ్చి జిల్లా కోసం పోరాడాలని వాళ్ళ వంతుగా కృషి చేయాలని అలాగే అన్ని సంఘాలు జిల్లా కోసం పోరాడి మన ఆదోని జిల్లాగా మార్చడానికి అందరూ కలిసికట్టుగా పోరాడాలని తెలిపారు


## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం



కూడేరు, నవంబర్ 3 (అనంత ప్రభ)

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త వై. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణం నందు సోమవారం రోజున మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన "ప్రజా ఉద్యమం" కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్య వైద్యం దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు..ఫీజులు చెల్లించుకోలేని పేద విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా నైపుణ్యంతో వైద్య విద్యను అభ్యసించడానికి ఎంతో ఇష్టంగా ఉన్నారని మీరు చేసే ఈ ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి..కేవలం చంద్రబాబు నాయుడు బినామీలకు ఈ మెడికల్ కాలేజీలను అప్పచెప్పి తద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలని ఒక దురదృష్టితో ముందుకు వెళుతున్నారు అని మండిపడ్డారు. రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కానీ కోట్లాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఆధునిక దేవాలయాల కోసం ఈ ప్రభుత్వం 5వేల కోట్లు ఖర్చు చేయలేదా..? ఈ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది . దాంతో ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంతకాలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల ప్రాణాలంటే లెక్కలేదా?



అనంతపురం, నవంబర్ 3 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వ అలసత్వంతోనే శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో 9 మంది భక్తులు మృతి చెందారని వైఎస్సార్ సీపీ నేతలు అన్నారు. సీఎం చంద్ర బాబుకు భక్తుల ప్రాణాలంటే లెక్కలేనట్లుగా ఉందని విమర్శించారు. మృతి చెందిన భక్తులకు ఆదివారం రాత్రి అనంతపురంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,పార్టీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, రాధాకృష్ణ, సైఫుల్లా బేగ్, గౌస్ బేగ్, ఆలమూరు శ్రీనివాస రెడ్డి, పెన్నోబులేసు, నరసింహులు, చింత కుంట మధు, కమల్ భూషణ్, రహంతుల్లా, శ్రీనివాసులు, దాదాఖలందర్, ఎగ్గుల శ్రీనివాసులు, రాధాయాదవ్, వినీత్, చంద్రశేఖర్ యాదవ్, కట్టు బడి తానీషా, కృష్ణవేణి, ఉమ్మడి మదన్మోహన్ రెడ్డి, మల్లెల వేణు, జావీద్, అనిల్కుమార్, గౌడ్, భారతి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ. కాశి విశ్వాశ్వర కోదండ ఆలయం కార్తీక పౌర్ణమిమంచు శివలింగం ఏర్పాటు






అనంతపురం, నవంబర్ 3 (అనంత ప్రభ)

అనంతపురం ఒక్కటవ రోడ్ నందు శ్రీ కాశీ విశ్వేశ్వర మరియు కోదండ రామాలయం ఒక్కటవా వహారోడ్డు అనంతపురం నందుహాఆలయ కమిటీ చైర్మన్ శ్రీఅమిలినేని నరేంద్ర చౌదరి గారు కార్తీక మాసం లో తేదీ 5/11/2025 వ వచ్చు పౌర్ణమి సందర్భముగా దేవాలయం నందు మంచు శివలింగమును ఏర్పాటు చేస్తున్నామని,భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, అలాగే భక్తులకు ప్రసాద వినియోగం కూడా చేస్తున్నామని కావున భక్తులు దీపాలు వెలిగించు సందర్భమున తగ జాగ్రత్తలు పాటిస్తూ ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలియజేయడమైనది.

## వార్త పత్రిక పాత్రికేయుడు అమ్మినేని రమణ మాతృమూర్తి పార్థివ దేహంకి నివాళులర్పించిన బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, నవంబర్ 3 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో పుట్లూరు రోడ్డు వడ్లపాలెంలో వార్త పత్రిక పాత్రికేయుడు అమ్మినేని రమణ మాతృమూర్తి వెంకటమ్మ ( వయసు 84 ) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఈరోజు ఉదయం వారి స్వగృహం కి వెళ్లి పార్థివ దేహం కు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి ఆయనతోపాటు జిల్లా సమాచార హక్కు వైస్ ప్రెసిడెంట్ Nmdss గౌరవ అధ్యక్షులు కోటే గంటి నబి రసూల్

## టూ టౌన్ ఎస్ఐ గా వెంకటరాముడు



ధర్మవరం, నవంబర్ 3 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని టూ టౌన్ ఎస్ఐ గా వెంకటరాముడు బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ. శ్రీరాములు 6 నెలల కిందట పదవీ విరమణ పొందడంతో, అప్పటి నుండి ఎస్ఐ. పోస్ట్ అలాగే ఖాళీగా ఉండిపోయింది. దీంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సై.గా విధులు నిర్వర్తిస్తున్న వెంకట రాముడును జిల్లా ఎస్పీ 2 టౌన్ ఎస్ఐ. గా బదిలీ చేశారు. దీంతో వారు టూ టౌన్ ఎస్ఐ. గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం సిఐ.తోపాటు సిబ్బంది కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్సై. వెంకట్ రాముడు మాట్లాడుతూ. శాంతి భద్రతల కోసం నిరంతరం కృషి చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘ ఉంచుతానని తెలిపారు. ప్రజలందరూ కూడా చట్టపరంగా జీవించాలని తెలిపారు. గొడవలకు దూరంగా కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని జీవితాన్ని గడపాలని తెలిపారు. టూ టౌన్ పరిధిలో ప్రజలకు ఏదైనా సమస్యలు వచ్చినచో నేరుగా పోలీస్ స్టేషన్కు రావచ్చునని వారు స్పష్టం చేశారు. టూ టౌన్ ఎస్ఐ. గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటరాముడును పలువురు నాయకులు, స్నేహితులు, బంధువులు, తోటి ఉద్యోగస్తులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏఈఓల సంఘం నూతన కమిటీ ఎంపిక



అనంతపురం, నవంబర్ 3 (అనంత ప్రభ)

వ్యవసాయ విస్తరణాధికారుల (ఏఈఓ) సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాల మురళీకృష్ణ ఎంపికయ్యారు. ఆదివారం స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణా కేంద్రంలో ఏఈఓల సర్వసభ్య సమావేశంలో ఈ ఎంపిక జరిగింది. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరెడ్డి వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా బాల మురళీక్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆదినారాయణ, కోశాధికారిగా శ్వేత, సహాధ్యక్షులుగా ఎన్.ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా జోత్స్న, సుజిత, దిలీప్కుమార్, సెక్రటరీలుగా మనోజ్కుమార్, భరత్రాజ్, భాగ్యశ్రీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామన్న, పబ్లిక్ సెక్రటరీగా మణికంఠకుమార్, మరికొందరిని ఈసీ మెంబర్లుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ నాయకులు నరసింహ, అశోక్, ఏఈఓలు గంగులయ్య, శ్రీనివాసరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ తీరుతో నష్టపోతున్న రైతులు

అనంతపురం, నవంబర్ 3 (అనంత ప్రభ)

కరువు మండలాల ప్రకటనలో జిల్లాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేశాయని, ఫలితంగా రైతులు నష్టపోతున్నారంటూ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఖరీఫ్లో సకాలంలో వర్షాలు కురవక సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాలోని మండలాలను కరువు జాబితాలో చేర్చకుండా రైతులు, రైతు కూలీలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. జూలై ఆఖరు, ఆగస్టులో కురిసిన వర్షాలకు దిగుబడులు పూర్తి తగ్గి పెట్టుబడులు కూడా చేతికి అందక రైతులు అప్పుల పాలయ్యారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 31 మండలాలను కరువు జాబితాలో చేర్చి పంట నష్టపోమయిన రైతులకు పరిహారం, బీమా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

